W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

4-9-2025







## అభివృద్ధి పనులకు స్థలసేకరణ వేగవంతం చేయండి

కాజీపేట - విజయవాడ రైల్వే మూడవ లైన్ ప్రాజెక్ట్ చాలా ప్రాధాన్యత కలిగినదని, ఈ లైన్ ఏర్పాటుతో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, భవిష్యత్ రైల్వే ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిపాలన యంత్రాంగం అన్ని విధాల సహకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతికి కావాలసిన స్థల సేకణపై కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ మనోజ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్టారావు తో కలిసి జిల్లా కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు.

04




# రేవంతుడొచ్చాక.. గృహాలక్ష్మల సంబురం

05

## పేదల కలలకు గృహాల శుభారంభం

- బెండలపాడు గిరిజన గ్రామంలో చారిత్రక ఘట్టం
- గృహ నిర్మాణ శాఖా మంత్రిగా పొంగులేటి సక్సెస్

బెండలపాడు గిరిజన గ్రామం బుధవారం చారిత్రక ఘట్టానికి వేదికైంది. పల్లె వీధుల్లో మంగళవాయుల స్వరాలు మార్మోగాయి. గృహలక్ష్ముల కన్నీళ్లలో చిరునవ్వులు మెరిశాయి. పిల్లల చేతుల్లో పూలదండలు ఊగిపోతూ, గడచిన దశాబ్దాలుగా ఎదురుచూసిన కలలు నేడు సాకారం అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తలుపులు తెరిచి పేదల గృహప్రవేశం చేయించడంతో బెండలపాడు పల్లె అంతా పండుగ వాతావరణంలో తేలిపోయింది. ఒక గుడిసె నుంచి గౌరవ గడప దాకా సాగిన ఈ ప్రయాణం పేదవాడి ఆత్మగౌరవానికి కొత్త రూపం ఇచ్చింది.

### పేదవాడి ఆత్మగౌరవం

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాటకు ఈ ఇళ్లే సాక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. "ఒక పేదవాడికి ఆత్మగౌరవం, భరోసా, భద్రత ఇవ్వడమే మా ధ్యేయం. పది సంవత్సరాలు పాలించిన వారు ఇళ్లు ఇవ్వలేకపోయారు. కానీ మనం ఇచ్చిన మాట నిలబెట్టి ఇళ్లు కట్టిస్తున్నాం. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 23 లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత సాధించింది. ఇదే మా చరిత్ర. ఇక ముందూ పేదలకు మరింత పెద్ద స్థాయిలో గృహాలు అందజేస్తాం" అని స్పష్టం చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం

### పేదల ఆనందమే నిజమైన గెలుపు: పొంగులేటి

ఈ గృహప్రవేశాల వేడుకను పర్యవేక్షించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ "ఇది కేవలం గృహప్రవేశం కాదు. ఇది పేదవాడి గెలుపు. కులం, మతం, రాజకీయాలు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం" అని అన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపనలు



04

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తిర్లాపురం గ్రామ పంచాయతీలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.



02

## మద్దతు ధర కేంద్రమే నిర్ణయించాలి

తెలంగాణ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రమంత్రి వర్గంపై ఒత్తిడి పెంచుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిశారు. సమావేశంలో తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.

## మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో.. బిఆర్ఎస్‌లోకి ఉంకంటి ప్రభాకర్



08

## వాట్సాప్‌లోనే విద్యుత్ ఫిర్యాదులు



**ఖమ్మం, మహా:** వినియోగదారుల సౌకర్యార్థం తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతను వినియోగంలోకి తెచ్చింది. ఇకపై వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, సేవలు వాట్సప్, చాట్ బాటు ద్వారా కూడా పొందవచ్చని ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు. వినియోగదారు తమ మొబైల్ వాట్సాప్‌లో 7901628348 నంబర్‌కు "హాయ్" అని పంపగానే, వెల్కమ్ టు టీజీ ఎంపీడీసీఎల్ కాల్ సెంటర్ అనే సందేశం అందుతుంది. ఆ వెంటనే రిజిస్టర్ కంప్లైంట్, ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ వంటి ఆప్షన్లు ప్రత్యక్షమవుతాయి. వినియోగదారు తన యూనిక్ సర్వీస్ నెంబర్ ఎంటర్ చేస్తే, ఆ విద్యుత్ సర్వీస్ వివరాలు ప్రదర్శించబడతాయి. వాటిని ధృవీకరించిన తరువాత సంబంధిత సమస్యకు సంబంధించిన మెనూ కనిపిస్తుంది. వినియోగదారు తాను ఎదుర్కొంటున్న సమస్యను ఎంచుకుని ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు లేదా నేరుగా ఏజెంట్‌తో చాట్ చేయవచ్చు.

## కవితకు మరో దెబ్బ

**ఖమ్మం, మహా:** మాజీ ఎమ్మెల్సీ కవితకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. పార్టీ నుండి సస్పెన్షన్ షాక్ తాలూకూ ప్రభావం ఇంకా కొనసాగుతుండగానే, ఆమె ఆధ్వర్యంలోని తెలంగాణ జాగృతికి కూడా బీఆర్ఎస్ మరో దెబ్బ ఇచ్చింది. కవిత అధ్యక్షురాలిగా ఉన్న జాగృతి సంస్థలోని ప్రముఖ నాయకులు, కార్యకర్తలను బీఆర్ఎస్ కడుపులోకి లాక్కోవడంపై దృష్టి సారించింది. ఇప్పటికే ఖమ్మం జిల్లాకు చెందిన సుమారు 300 మంది జాగృతి నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఎర్రవల్లి ఫాం హౌస్‌కు చేరుకున్నారు. వీరిని స్వయంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కండువా కప్పి ఆహ్వానించనున్నారు. ఈ పరిణామం బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్సాహం నింపగా, కవితకు మాత్రం మరో రాజకీయ సంక్షోభంగా మారింది.

## లంబాడీలపై పెద్ద కుట్ర

**బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్**




**ఖమ్మం, మహా:** రాష్ట్రంలో లంబాడీలపై పెద్ద కుట్ర జరుగుతోందని, ముఖ్య మంత్రి వెంటనే స్పందించి దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ డిమాండ్ చేశారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి జిల్లా పర్యటన సందర్భంగా లంబాడీల నాయకులను, యువతను అరెస్టు చేశారని, వెంటనే బేషరత్‌గా వారిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లంబాడీలు ఎస్‌టిలు కాదంటూ తెల్లం వెంకట్రావ్, సోయం బాబూరావు కోర్టులో పిటిషన్ వేశారని, ఇది చెల్లదని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెల్లం వెంకట్రావ్‌తో మాట్లాడి పిటిషన్‌ను ఉపసంహరించుకునేలా చేస్తానని ఇల్లందు ఎంఎల్‌ఏ కోరం కనకయ్య తనతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. లంబాడీలను అశ్రద్ధ చేస్తే ప్రభుత్వం తగిన మూల్యం చేయించుకోవాల్సి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో బస్ యాత్ర చేస్తామన్నారు. ఇది పాలేరు నుండి ప్రారంభమవుతుందన్నారు. అంతేగాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చూపుతామన్నారు. ఈ సమావేశంలో ధరావత్ వీరన్న,దేవేందర్, శ్రీకాంత్, బానోత్ తులసీ బాయి, చందావత్ నరేంద్ర నాయక్, ధరావత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ మద్దతు ధర కేంద్రమే నిర్ణయించాలి

- పరికరాలపై జీఎస్టీ రద్దు  చెయ్యండి
- రైతుల భారాన్ని తగ్గించాలన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల విజ్ఞప్తి
- కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన తుమ్మల



**ఖమ్మం, మహా:** తెలంగాణ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రమంత్రి వర్గంపై ఒత్తిడి పెంచుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిశారు. సమావేశంలో తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఆయిల్‌పామ్ రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను ప్రత్యేకంగా ప్రస్తావించిన తుమ్మల నాగేశ్వరరావు, దేశీయ మార్కెట్‌లో వారికి గిట్టుబాటు ధర అందేలా కనీస మద్దతు ధరను టన్ను గెలకు రూ. 25,000గా నిర్ణయించాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే విదేశాల నుంచి దిగుమతి చేసే పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని ప్రస్తుత స్థాయి నుంచి 44 శాతం వరకు పెంచాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ చర్య వల్ల దేశీయ రైతులు పోటీని తట్టుకుని ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని ఆయన కేంద్ర మంత్రికి స్పష్టం చేశారు. వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు ఉపశమనం కలిగించాల్సిన అవసరాన్ని కూడా తుమ్మల ప్రస్తావించారు. ముఖ్యంగా రైతులు వినియోగించే యంత్ర పరికరాలు, సూక్ష్మ సేద్యం పరికరాలపై విధిస్తున్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ మినహాయింపు ఇస్తే చిన్న, సన్నకారు రైతులకు గణనీయమైన ఊరట లభిస్తుందని తెలిపారు. ఇక పీఎండీడీకేవై పథక పరిధిని విస్తరించాలని కోరుతూ తుమ్మల ప్రత్యేకంగా వినతి చేశారు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలు ు నారాయణపేట, ములుగు, కోమరం భీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెంను ఈ పథకంలో చేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ జిల్లాలను చేర్చడం ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి వస్తుందని, వెనుకబడిన ప్రాంతాల రైతులకు మరిన్ని అవకాశాలు సృష్టవుతాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంతో తెలంగాణ ప్రభుత్వం రైతుల సమస్యలపై కేంద్రమీద స్పష్టమైన ఒత్తిడి తెచ్చినట్లైంది. కేంద్రం తక్షణ చర్యలు తీసుకుంటే రైతుల ఆర్థిక ఇబ్బందులు తగ్గి, వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని వ్యవసాయశాఖ వర్గాలు భావిస్తున్నాయి.

## భట్టి విక్రమార్కను విమర్శించే హక్కు కమల్ రాజ్‌కు లేదు : కాంగ్రెస్

**మధిర, మహా:** మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను మూడు సార్లు ఓడిపోయిన లింగాల కమలరాజ్ విమ్మర్శించే హక్కు లేదని మధిర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కుమార్ విమర్శించారు. బుధవారం మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖర్లతో ఆయన మాట్లాడుతూకమల్ రాజ్ మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని, కమల్ రాజుకి భట్టిని విమర్శించే అర్హత ఉందా..? అని ప్రశ్నించారు.



## మధిర ప్రెస్ క్లబ్ ను ఘనంగా సన్మానించిన జిలుగుమాడు గణేష్ ఉత్సవ కమిటీ

**మధిర మహా:** ఈరోజు మధిర మున్సిపాలిటీ పరిధిలో జిలుగుమాడు గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమానికి అతిథులుగా హాజరైన మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు జివి,అరుణ్ సహాయ కోశాధికారి శ్రీధర్ ప్రచార కార్యదర్శి అర్జున్ లను జిలుగుమాడు గణేష్ ఉత్సవ కమిటీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం జర్నలిస్టులు పోరాటం చేయాలని ప్రజల పక్షాన జర్నలిస్టులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిలుగుమాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు యన్నం కోటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు రావూరి రంగయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకటరవి, చెన్నం శెట్టి నరేష్, కంచర్ల శీను, వీరంశెట్టి సీతారామయ్య, తదితరులు సన్మానించారు.



# కార్పొరేటర్ అసమర్ధత... అధికారుల నిర్లక్ష్యం



**ఖమ్మం, మహా:** ఖమ్మం కార్పొరేషన్ ఏడో డివిజన్ కార్పొరేటర్ అసమర్ధత వల్ల, అధికారుల నిర్లక్ష్యంతో కానాపురం హవేలీ టేకులపల్లి, లక్ష్మీనగరం, శ్రీకృష్ణ నగర్ ప్రాంతాలు మురికివాడల్లా తయారై స్థానిక ప్రజలు అసౌకర్యంతో , అనారోగ్యాలతో సతమతమవుతున్నారని సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వైవిక్రం, హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ(ఎం) టేకులపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు అలాగే వర్షపు నీరు తోడై రోడ్లు మరియు ఖాళీ స్థలాలు చెరువులను తలపించే స్థితిలో ఉన్నాయని ఆరు నెలల క్రితం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 40 లక్షల రూపాయలు నిధులతోస్వయంగా శంకుస్థాపన చేసిన డ్రైనేజీకి ఇంతవరకు మోక్షం లేదని దీనివల్ల అక్కడ స్థానిక ప్రజలు దుర్వాసనల మధ్య మురికి కూపంలో జీవించాల్సి వస్తుందని అన్నారు. అదేవిధంగా బండ పాలెం పవర్ గ్రిడ్ మోతబడినప్పటికీ దానికి సంబంధించిన కరెంటు స్తంభాలు కరెంటు వైర్లు తీసివేయకపోవడం వల్ల నడిరోడ్డు మీద కరెంటు స్తంభాలు ఉండటం వల్ల స్థానిక ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆ కరెంటు స్తంభాలు వైర్లు తొలగించాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే కేసీఆర్ డబల్ బెడ్రూమ్స్ నుంచి వచ్చే మురుగు నీరు అంతా శ్రీకృష్ణ నగర్, లక్ష్మీ నగర్ లలో ఆగిపోవడం వల్ల స్థానిక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని, పశువుల ఆస్పత్రి ప్రారంభించినప్పటికీ అక్కడ డాక్టర్లు లేక సిబ్బంది లేక అది ప్రజలు ఉపయోగించుకునే స్థితిలో లేకపోవడం దురదృష్టం అని అన్నారు. డివిజన్లో ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ స్థానిక కార్పొరేటర్ ఏ మాత్రం పట్టించుకోకుండా తిరిగితే కుదరదని ప్రజలు తిరగబడే రోజులు దగ్గర పడ్డాయని సిపిఐ(ఎం) నాయకులు హెచ్చరించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన కార్పొరేటర్ మరియు అధికారులు సమస్యలు పట్టించుకోకుండా వేలకు వేలు పన్నులు కడుతున్న ప్రజలకే తిరిగి నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటు అని అన్నారు. పిల్లల్లో మీరు బయటికి రావద్దని ప్రజలకు నోటీసులు ఇవ్వడం ఏమైనా చర్య అని ఇప్పటికైనా అధికారులు తమ బాధ్యతగా స్థానిక సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, స్థానిక నాయకులు పోతురాజు వెంకటి, చిలకల వెంకటేశ్వర్లు, ధనియాకుల నాగేశ్వరరావు, పెద్ది నాగయ్య, గాలి అంజయ్య, పందుల నాగమణి, వేదగిరి మురహరి, కుర్రి రామారావు, రేగళ్ల ఆదినారాయణ, పి వెంకటరెడ్డి, చిత్తారు వెంకటేశ్వర్లు, దొంతెనబోయిన వినోద్, పెంద్ర గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతలతండాలో విషాదం



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం కేశవాపురం గ్రామపంచాయతీ పరిధిలోని చింతలతండాలో విషాద నెలకొంది. ఆరేళ్ళ బాలుడు జ్వరంతో బాధపడుతు బుధవారం తెల్లవారుజామున ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ధరావత్ నాగేశ్వరావు కుమారుడు ధరావత్ వర్షిత్ తేజ(6) గత నాలుగు రోజుల క్రితం జ్వరం వచ్చింది. రెండు రోజుల పాటు స్థానిక ఆర్ఎంపీ వైద్యుల వద్ద వైద్యం చేయించిన ఫలితం లేకపోయింది. దీంతో ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. కాగా బుధవారం తెల్లవారుజామున చికిత్స పొందుతుండగా జ్వరం తీవ్రం కావడంతో మృతి చెందినట్లు తండా వాసులు తెలిపారు. దీంతో చింతలతండలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు బోరుమని విలపిస్తున్నారు.


## యూరియా కోసం పడిగాపులు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 మహా :** ప్రభుత్వం యూరియా సరఫరా పట్ల రైతులు మండిపడుతున్నారు...ఒక్క కట్ట కోసం తెల్లవారు జాము నుంచే కేంద్రాల వద్ద పడిగాపులు కాశారు... సాయంత్రం వరకు ఒక్క యూరియా కట్ట దొరకక రైతులు భగ్గుమన్నారు. మండలం లోని 10 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల తో పాటు యూరియా పంపిణీ కోసం మరో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా ప్రతీ కేంద్రం కు 110 యూరియా కట్టలను సరఫరా చేసింది. కాగా ప్రతీ కేంద్రం కు వందలాది మంది రైతులు క్యూ కట్టారు. నేలకొండపల్లి, నాచేపల్లి, మంగాపురం,రాజారాంపేట తదితర కేంద్రాల వద్ద ఎండలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాచారు. అయితే రైతు కు ఒక్క కట్ట మాత్రమే పంపిణీ చేశారు. వందలాది మంది రైతులకు అధికారులు కూపన్లు జారీ చేశారు. వచ్చిన 110 కట్టలకు గాను.... దాదాపు 200 మందికి పైగా కూపన్లు జారీచేశారు. ఉన్న స్టాక్ అయిన తరువాత రైతులు నిలదీశారు. కట్టలు లేనప్పుడు ఎందుకు కూపన్లు జారీ చేశారు అంటూ అధికారులను నిలదీశారు. దీంతో పలు చోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

## తల్లాడ డీసీసీబీ బ్యాంకును సందర్శించిన చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు

**తల్లాడ, సెప్టెంబరు ,3 ( మహా ):** తల్లాడలో ఉన్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకును డి,సి,సి,బి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కవితను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు ఖాతాదారుల, రైతుల సమస్యలను పెండింగ్ లేకుండా తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ బ్యాంక్ మేనేజర్ కవిత, డిప్యూటీ మేనేజర్ ఉషా, సూపర్వైజర్ ప్రభాకర్, బ్యాంక్ ఎఫ్ ఎల్ సి బాల మురళీమోహన్ రావు, సిబ్బంది ఉన్నారు.



## గణనాధుల నిమజ్జనం ఘనంగా జరుపుకోవాలి



**అశ్వాపురం.మహా:** పరస్పర సహకారంతో శోభాయాత్రలు నిర్వహించి, గణపయ్యకు మండల వ్యాప్తంగా ఘనమైన వీడ్కోలు పలుకుదాం. వినాయకచవితి నుంచి నేటిదాకా మండల వ్యాప్తంగా ప్రశాంతంగా, ఘనంగా గణపతి నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయని, ఇక నిమజ్జనం కార్యక్రమాన్ని కూడా ఘనంగా, మరింత ప్రశాంతంగా భక్తిపూర్వక వాతావరణంలో నిర్వహించుకుందామని, గణపయ్యకు ఘనమైన వీడ్కోలు పలుకుదామని అశ్వాపురం మండల ప్రజలకు, సి ఐ అశోక్ రెడ్డి వినాయకమండప నిర్వాహకులకు పిలుపునిచ్చారు.

## యూరియా కోసం ఆగ్రహించిన అన్నదాత



**జూలూరుపాడు, సెప్టెంబర్ 03, (మహా):** పంటకు అవసరమైన తరుణంలో యూరియా సరిపడ అందించడం లేదని అన్నదాతలు ఆగ్రహించిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు యూరియా కోసం మండల రైతులు ఆందోళనకు దిగారు. సొసైటీ సిబ్బంది నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో కార్యాలయానికి తాళాలు వేసి సిబ్బందిని నిర్బంధించారు. రోజంతా పడిగాపులు కాసిన ఒక్క యూరియా కట్ట కూడా ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## వంగవీటి మంగతాయారు చిత్రపటానికి నివాళులు



**మధిర మహా:** కాంగ్రెస్ నాయకులు వంగవీటి రాజశేఖర్ తల్లి వంగవీటి మంగతాయారు మరణించగా ఈరోజు వారికి దశదిన కర్మకు కాంగ్రెస్ నాయకులు మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, కాంగ్రెస్ యూత్ నాయకులు వంశీకృష్ణ నిడమానూరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, రాజేంద్ర, వనమా విశ్వేశ్వరరావు, వనమా కిరణ్ కుమార్, దుంప వెంకటేశ్వర రెడ్డి, చక్రి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని వంగవీటి మంగతాయారు చిత్రపటానికి నివాళులర్పించారు.

## ఊరేగింపులకు డీజేకీ అనుమతులు లేవు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 మహా:** మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని నేలకొండపల్లి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన ఊరేగింపు ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన, బైకులతో రేసులు చేసిన, డీజే లను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## గణపయ్యను దర్శించుకున్న చేబ్రోలు దంపతులు



**బోనకల్ మహా:** ఈ రోజు రావినూతల తూర్పు తండా వినాయకుని దర్శించుకున్న మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, రమా దంపతులు నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని, కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కారుణ్య నియామకాల్లో కొత్త నిర్ణయం



**మణుగూరు, మహా:** సింగరేణి సంస్థ గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు గ్రేడ్-3 క్లర్కు పోస్టులు ఇవ్వాలని నిర్ణయించింది. గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో ఈ అంశంపై చర్చించగా, సీఎండీ ఎన్. బలరామ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మణుగూరు ఏరియా యాజమాన్యం ఓ ప్రకటన విడుదల చేసింది. త్వరలోనే యాజమాన్యం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌తో ద్వైపాక్షిక ఒప్పందం చేసుకుని, అనంతరం ఉప ప్రధాన కార్మికాధికారి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవనున్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయంది.

## ఈ నెల 5వ తేదీన గ్రామపాలన అధికారులకు నియామక పత్రాల జారీ



**ఖమ్మం, సెప్టెంబర్-03, మహా:** సెప్టెంబర్ 5వ తారీఖున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ లో జీపీఓలకు అందించే నియామక ఉత్తర్వు పత్రాల పంపిణీ పై చేయవలసిన ఏర్పాట్ల పై రెవెన్యూ సీసీఎల్ఏ కార్యదర్శి లోకేష్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. గ్రామపాలనాధికారి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వు పత్రాలు అందించనున్నట్లు సిసిఎల్ఏ అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.

## పోషకాహార వారోత్సవాలు

**అశ్వాపురం మహా:** మండల పరిది లోని మల్లెలమడుగు సెక్టార్ మొండికుంట పరిది అంగన్వాడీ కేంద్రం లో బుధ వారం పోషకాహార వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అంగన్వాడీ కేంద్రం హంసవేణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, మరియు ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి దేవి ,ఏ ఎన్ ఎమ్ నాగమణి, అంగన్వాడీ టీచర్స్ హంస వేణి, చిట్టి,పి. లత.,ఆశ వర్కర్స్ ఎమ్ కృష్ణవేణి, పి లక్ష్మి , గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





# రూ. 22లక్షలతో సీసీ రోడ్లు

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తిర్లాపురం గ్రామపంచాయతీలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని వైఎస్ఆర్ నగర్‌లో 22 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్ల శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేతో పాటు తాసిల్దార్ అద్దంకి నరేష్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, సింగరేణి ప్రాతినిధ్య సంఘం నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, గట్టయ్య, టివి సుబ్బారెడ్డి, నాయకులు గుండగాని నాగేశ్వరరావు, రహీం పాషా, రవీందర్ రెడ్డి, కనక లక్ష్మి, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగులకు అవకాశం కల్పించాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 మహా :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు దివ్యాంగుల కు అవకాశం కల్పించాలని టీడీజేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య కోరారు. మండలం లోని చెన్నారంలో బుధవారం సంఘం సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మండలం లోని ప్రతీ పంచాయతీలో వార్డులను దివ్యాంగులకు ఏకగ్రీవం చేయాలని అందుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. అదే విధంగా ప్రతీ పార్టీ నాలుగు గ్రామ పంచాయతీలను దివ్యాంగులకు సర్పంచ్ అభ్యర్థులుగా ప్రకటించాలని కోరారు. రాజకీయంగా దివ్యాంగులు ఎదిగేందుకు సహకరించాలని కోరారు. సంఘం తరుపున పోటీ చేసిన దివ్యాంగుల స్థానాల ను ఏకగ్రీవం చేసేందుకు సహకరించాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు తాము స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలవాలని %ూ% నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రామకృష్ణ, భాస్కర్రావు, నాగరాజు, రామారావు, లక్ష్మి, వెంకన్న, పుల్లయ్య, నాగలక్ష్మి, రేణుక, వెంకటమ్మ, నాగేశ్వరరావు, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు స్థలసేకరణ వేగవంతం చేయండి

**ఖమ్మం, మహా:** కాజీపేట - విజయవాడ రైల్వే మూడవ లైన్ ప్రాజెక్ట్ చాలా ప్రాధాన్యత కలిగినదని, ఈ లైన్ ఏర్పాటుతో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, భవిష్యత్ రైల్వే ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిపాలన యంత్రాంగం అన్ని విధాల సహకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతికి కావాలసిన స్థల సేకణ పై కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ మనోజ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్టారావు తో కలిసి జిల్లా కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.





# రేవంతుడొచ్చాక.. గృహాలక్ష్ముల సంబురం

## పేదల కలలకు గృహాల శుభారంభం

- బెండలపాడు గిరిజన గ్రామంలో చారిత్రక ఘట్టం
- పల్లె వీధుల్లో పండుగ వాతావరణం
- గృహాలక్ష్ముల కన్నీళ్లలో ఆనంద ప్రతిబింబం





**ఖమ్మం, మహా:** బెండలపాడు గిరిజన గ్రామం బుధవారం చారిత్రక ఘట్టానికి వేదికైంది. పల్లె వీధుల్లో మంగళవాయుల స్వరాలు మార్మోగాయి. గృహలక్ష్ముల కన్నీళ్లలో చిరునవ్వులు మెరిశాయి. పిల్లల చేతుల్లో పూలదండలు ఊగిపోతూ, గడచిన దశాబ్దాలుగా ఎదురుచూసిన కలలు నేడు సాకారం అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తలుపులు తెరిచి పేదల గృహప్రవేశం చేయించడంతో బెండలపాడు పల్లె అంతా పండుగ వాతావరణంలో తేలిపోయింది. ఒక గుడిసె నుంచి గౌరవ గడప దాకా సాగిన ఈ ప్రయాణం పేదవాడి ఆత్మగౌరవానికి కొత్త రూపం ఇచ్చింది. ఈ గృహప్రవేశాల వేడుకను పర్యవేక్షించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ “ఇది కేవలం గృహప్రవేశం కాదు. ఇది పేదవాడి గెలుపు. కులం, మతం, రాజకీయాలు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం” అని అన్నారు.

“గత బీఆర్ఎస్ ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి పేదల కలలకు దెబ్బతీసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ శాఖను బలోపేతం చేసి లక్షలాది పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నాం” అని తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాటకు ఈ ఇళ్లే సాక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. “ఒక పేదవాడికి ఆత్మగౌరవం, భరోసా, భద్రత ఇవ్వడమే మా ధ్యేయం. పది సంవత్సరాలు పాలించిన వారు ఇళ్లు ఇవ్వలేకపోయారు. కానీ మనం ఇచ్చిన మాట నిలబెట్టి ఇళ్లు కట్టిస్తున్నాం. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 23 లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత సాధించింది. ఇదే మా చరిత్ర. ఇక ముందూ పేదలకు మరింత పెద్ద స్థాయిలో గృహాలు అందజేస్తాం” అని స్పష్టం చేశారు. “నల్గొండలో 90 ఏళ్ల వృద్ధురాలికి ఇల్లు ఇస్తానని కేసీఆర్ ఇచ్చిన మాట నిలబడలేదు. అదే ఊరికి మన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలపై 119 ఇళ్లు ఇచ్చాం. ఆ వృద్ధురాలికీ సొంతింటి గడప దాటే అదృష్టం కలిగింది. తన సొంత ఊరైన చింతమడకకే ఇల్లు ఇవ్వని మాజీ ముఖ్యమంత్రి ఉన్నాడు. కానీ మన ప్రభుత్వం అక్కడ కూడా పేదలకు ఇళ్లు కట్టించింది” అని వ్యాఖ్యానించారు.



# బీఆర్ఎస్ కుటుంబ పోరుకు కాంగ్రెస్ దూరం

- కుటుంబ కలహాల్లో మాకేం ఆసక్తి లేదు
- కేసీఆర్ లక్షకోట్ల అవినీతి సొమ్మే పంచాయతీకి మూలం
- చచ్చిన పామును మేం ఎందుకు చంపాలి
- సీఎం రేవంత్ ఎద్దేవా

**ఖమ్మం, మహా:** కుటుంబంలోనే కత్తులు పెట్టుకుని పొడుచుకుంటున్న వాళ్ల గొడవల్లో మాకు ఎలాంటి పాత్ర లేదు. కేసీఆర్ సంపాదించిన లక్షకోట్ల అవినీతి సొమ్మే నేడు వాళ్ల మధ్య చిచ్చు పెడుతోంది. చచ్చిన పామును మేం మళ్లీ ఎందుకు చంపాలి?" అంటూ బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న కుటుంబ పోరుపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బుధవారం జరిగిన బహిరంగ సభలో పాల్గొని తాజాగా ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు – హరీశ్ రావు, సంతోష్ రావుల వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని చేసిన ఆరోపణలపై ఘాటైన సమాధానం ఇచ్చారు. బీఆర్ఎస్‌లో జరుగుతున్న కుటుంబ కలహాల్లో కాంగ్రెస్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూనే, కేసీఆర్ కుటుంబ సంపదలపై కఠిన వ్యాఖ్యలు చేశారు. చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్ ఆవిష్కరణ, గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.



### బీఆర్ఎస్ కుటుంబ పోరుకు స్పందన

కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడం, అనంతరం హరీశ్ రావు–సంతోష్ రావుపై చేసిన వ్యాఖ్యలు ఇప్పటికే పెద్ద కలకలం రేపాయి. ఈ వివాదంలో తన పేరు లాగడంపై సీఎం రేవంత్ మండిపడ్డారు. "వాళ్లలో వాళ్లే గొడవలు పెట్టుకుంటున్నారు. అవినీతి సొమ్ము పంపకాలపై తగాదాలు వస్తున్నాయి. లక్ష కోట్లు సంపాదించిన కుటుంబం పేపర్లు, టీవీలు, వ్యాపారాల కోసం ఒకరిపై ఒకరు కత్తులు దింపుకుంటున్నారు. అలాంటి వాళ్ల వెనక మేమెందుకు ఉంటాం? మేము పేదల కోసం పనిచేస్తున్నాం" అని రేవంత్ అన్నారు.



### చచ్చిన పాము' ఉదాహరణ

బీఆర్ఎస్ పార్టీపై తన విమర్శల్లో సీఎం రేవంత్ ప్రత్యేక శైలిలో పాముల కథను?క్కి చెప్పారు. "2023లోనే ప్రజలు ఆ కాలనాగును రాళ్లతో కొట్టి చంపేశారు. అవినీతి అనకొండను బండరాయితో మాడుపగలగొట్టారు. చచ్చిన పామును మేం ఇంకా ఎందుకు చంపాలి? మాకు అంత ఖాళీ లేదు. మా పని మేము చేసుకుంటున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే మా ధ్యేయం" అంటూ ఆయన వ్యాఖ్యానించారు.

### ఇందిరమ్మ ఇళ్ల పై రేవంత్ ప్రసంగం

ఇందిరమ్మ గృహాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ ఆయన ప్రజల మనసులను గెలుచుకున్నారు. "హనుమంతుడి గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ ఇందిరమ్మ ఇళ్ల లేని ఊరు లేదు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో పేదలకు ఇళ్లు ఇచ్చినట్లుగానే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో నడుస్తోంది. పేదల కళ్లు కాయలుగా ఎదురుచూస్తున్న కలను నిజం చేస్తోంది. పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇవ్వడం కూడా ఇందిరమ్మ రాజ్యానికే సాధ్యం" అని పేర్కొన్నారు.

### పేదల కోసం కాంగ్రెస్ సంకల్పం...

"నా ఇంట్లో తినే బియ్యం పేదలు కూడా తినాలి. అందుకే సన్నబియ్యం పథకం కొనసాగిస్తున్నాం. పేదరికం తెలిసినవారమే పేదల సమస్యలను అర్థం చేసుకుంటారు. పేదలతో సమానంగా జీవించిన కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మకు పేదల హృదయాలలో గుడి కట్టారు. పది సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉంటే పేదల కష్టాలు చాలా వరకు తీరిపోయేవి" అని సీఎం అన్నారు.

### ప్రతిపక్షాలపై విమర్శలు...

బీఆర్ఎస్ పార్టీ గతంలో అక్రమ కేసులు పెట్టి ఎన్నోమందిని జైలుకు పంపిందని, ఇప్పుడు వారే ఒకరిపై ఒకరు యాసిడ్ దాడులు చేసుకుంటూ, అంతర్గత కలహాల్లో మునిగిపోయారని రేవంత్ ఎద్దేవా చేశారు. "ఒకప్పుడు గొప్ప పేరు గడించిన జనతా పార్టీ కనుమరుగైంది. ఎంతోమందికి అవకాశాలు ఇచ్చిన టీడీపీ కూడా కుట్రల వల్ల సమస్యల్లో పడింది. మరి దుర్మార్గాలతో నిండిన బీఆర్ఎస్ ఎలా మనుగడ సాగిస్తుంది?" అని ప్రశ్నించారు.

## మణుగూరులో రోడ్డు ప్రమాదం

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తోగ్గుడెం రోపే వే క్రాసింగ్ లైన్ సమీపంలోని ప్రధాన రహదారిపై వెళ్తున్న ఒక మహిళను వేగంగా దూసుకువచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడి, పరిస్థితి ఆందోళనకరంగా మారింది. గాయపడిన మహిళ పినపాక ఈ బయ్యారం గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. స్థానికుల సహాయంతో ఆమెను వెంటనే మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రురాలు పినపాక మండలం ఏడుల్ల బయ్యారం గ్రామానికి చెందిన కోడి రెక్కల సావిత్రిగా గుర్తించారు. సావిత్రి బూర్గంపాడు మండలంలోని తన బంధువుల ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సావిత్రి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సావిత్రిని ఢీకొట్టిన కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడు. పోలీసులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు.



## భోజనంలో నాణ్యత పాటించాల్సిందే

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 మహా:** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందేనని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య తో పాటు పలు అంశాల పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం ను చేశారు. నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించకుండా అప్రమతంగా ఉండాలని సూచించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి గడ్డి లేకుండా ఎప్పటికప్పుడు తీయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ రకాల పూల మొక్కలతో కళకళలాడే విధంగా మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాలలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3మహా :** మండలం లోని వివిధ గ్రామాలలో వినాయక చవిత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు కేంద్రాల వద్ద మహిళలు భక్తులు కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. మరి కొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ప్రతీ రోజు మండపాల వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు. నేలకొండపల్లి , మండపం వద్ద గుండా బ్రహ్మం ఆధ్వర్యంలో బుధవారం పూజలు నిర్వహించారు.



## గణేష్ మండపాల వద్ద అన్నదానాలు

**కారేపల్లి, మహా :** కారేపల్లిలో గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో చేగువేరా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని కారేపల్లి ఎస్సై నవిత ప్రారంభించారు. పెద్దమ్మగడ్డ గణేష్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఉత్సవ కమిటీ అన్నదానాన్ని నిర్వహించింది. అన్నదాలకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) ఆర్థిక సాయం చేశారు. ఈకార్యక్రమంలో చేగువేరా యూత్ అధ్యక్షులు గంగరబోయిన మురళి(సిద్దు) కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాఫ్, పోలగాని శ్రీనివాస్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.






# ఖమ్మం చైతన్యానికి మారుపేరు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఇది ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదని, పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సభ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగుండ మండలం బెండలపాడులో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సిఎం రేవంత్ మాట్లాడారు.

ఆనాడు పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరాగాంధీ రోటీ, కప్డా ఔర్ మకాన్ నినాదం తీసుకున్నారని, వైఎస్ హయాంలో పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని సిఎం రేవంత్ తెలిపారు. పదేళ్లలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదని, హనుమాండ్ల గుడి లేని గూడెం, గ్రామం ఉందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, సిఎం రేవంత్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చామని, ఇందిరమ్మ రాజ్యంలో ఆ హామీని నెరవేరుస్తున్నామని రేవంత్ తెలిపారు. పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని గృహ నిర్మాణ శాఖ బాధ్యత పొంగులేటి శ్రీనన్నకు ఇచ్చామని, సరిగ్గా పని చేసే మంత్రి ఉండాలని ఆయనకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలు అప్పగించామని, తన అంచనా తప్పలేదన ఆయన శాఖలను సమర్ధవంతంగా నిర్వహించారని సీఎం రేవంత్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కేటాబిచ్చారు. ధరణిని బొందపెట్టి భూభారతిని తెచ్చినా.. పేదోడి సొంతింటి కలను నిజం చేసినా సమర్ధవంతంగా చేశారని పేదోడి సొంతింటి కలను నిజం చేయడంకంటే సంతోషం తమకు ఇంకేం ఉంటుందని సిఎం రేవంత్ అన్నారు.

## పేదరికం తమకు ఎక్స్ కర్షన్ కాదు.. అది తమ జీవన విధానం ....

పేదరికం తనకు ఎక్స్కర్షన్ కాదని అది తమ జీవన విధానమని, పేదరికాన్ని పారద్రోలడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సిఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షమని, పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ సుస్థిర స్థానం సంపాదించుకున్నారని సీఎం గుర్తు చేశారు.

## రేషన్ కార్డులు ఇచ్చాం....

రాష్ట్రంలో దశాబ్ద కాలం తర్వాత రేషన్ కార్డులు ఇచ్చామని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని

లక్ష కోట్లు దోచుకున్నాయన కుటుంబ సభ్యులు ఒకరికొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారని, బావ, బామ్మర్ది, అన్న చెల్లి ఇంటిల్లిపాది ఎవరికి వారు కత్తులు బల్లాలు తీసుకుని వీపులో పొడుచుకుంటున్నారని గత ప్రభుత్వ పెద్దలకు సురకలంటేంచారు. ఎంత సంపాదిస్తే ఏం లాభమని, దోపిడీ సొమ్ము వాళ్ల కుటుంబంలో చిచ్చు పెట్టిందని, ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు.. వాళ్లు వాళ్లు కొట్టుకుని మన పేర్లు తీసుకుంటున్నారని, తామేదో వాళ్ల వెనక, వీళ్ల వెనక ఉన్నామని అంటున్నారంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## 2023 లోనే ఆ కాల నాగును కట్టెతో కొట్టి చంపేశా..

2023 లోనే ఆ కాల నాగును కట్టెతో కొట్టి చంపేశామని, ఇప్పుడు ఆ చచ్చిన పామును చంపాల్సిన అవసరం నాకుందా? అంటూ సీఎం ప్రశ్నించారు.బీఆరెస్ అనే కాలకూట విషం ఉన్న కాలనాగును ప్రజలు డిసెంబర్ 3, 2023 న బండరాయితో మోది బొంద పెట్టారని, మీ పంపకాల్లో పంచాయతీ వస్తే కుటుంబ పెద్ద దగ్గరకు వెళ్లండని, తెగకపోతే కులపెద్ద దగ్గరికి పోండని, అక్కడ కూడా తెగకపోతే మంత్రగాడి దగ్గరకు పోండని, అంతే తప్ప మీ కుటుంబ పంచాయతీలో మమ్మల్ని లాగకండి అంటూ సిఎం రేవంత్ చలోక్తులు విసిరారు.

## మా పనులు మాకున్నాయి...

తమకు రేషన్ కార్డులు ఇచ్చే పని ఉంది.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పని ఉంది.. సన్న బియ్యం ఇచ్చే పని ఉందని, తమను అనవసరంగా ఇతర విషయాల్లోకి లాగా వద్దంటూ సీఎం వ్యంగంగా వ్యాఖ్యానించారు.












## తలరాతను మార్చేది విద్య ఒక్కటే..

విద్య మాత్రమే మన జీవితాలను బాగుచేస్తుందని, తమ ప్రభుత్వ హయాంలో 20 వేల కోట్లు పాఠశాలల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నామని,100 నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఏర్పాటు చేసే బాధ్యత తనదని, యువకులంతా ఉన్నత చదువులు చదువుకోవాలని చదువుకు ఏం కావాలో నన్ను అడగండి అంటూ సీఎం యువతకు పిలుపునిచ్చారు. ఎవరో సాయం చేయాలని ఎదురుచూసే స్థాయి నుంచి ఒకరికి సహాయం చేసే స్థాయికి ఎదగాలని, ఆ స్థాయికి ఎదగాలంటే చదువుకోవాలని సీఎం రేవంత్ యువతకు పిలుపునిచ్చారు.

## కీలక శాఖలన్నీ ఖమ్మంలోనే....

కీలక శాఖలన్నీ ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయని, ఖమ్మం జిల్లా ప్రాధాన్యత ఎప్పుడూ తగ్గదని , పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుందని, ప్రతి పేదోడి సొంతింటి కలను నిజం చేస్తుందని, సిఎం ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ బోర్డ్ ఎండి గౌతం, అశ్వారావుపేట ఎంఎల్ఏ జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# రేవంత్ మోసగాడు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**ఖమ్మం, మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఘాటు విమర్శలు గుప్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ – "రేవంత్ రెడ్డి నిజాయితీగల్ల మోసగాడు. ప్రజలు మోసపోవాలని కోరుకున్నారని ఆయనే చెప్పాడు. అదే పని చేశాడు. ఎన్నికల ముందు హామీల జాతర పెట్టి, ఎన్నికల తర్వాత చెప్పుల జాతర చూపిస్తున్నారు" అని ధ్వజమెత్తారు.

### సింగరేణి బెల్ట్‌లో ఓటమి ఆశ్చర్యం

సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో మేలుచేసిందని గుర్తుచేసిన కేటీఆర్ – "10 హామీల్లో 8ను పూర్తిచేశాం. ఇంకొన్ని కూడా దశలవారీగా అమలు చేశాం. అయినప్పటికీ సింగరేణి బెల్ట్‌లోని 13 నియోజకవర్గాల్లో ఒక్కటీ గెలవలేకపోయాం. ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల, రామగుండం, మంథని, భూపాలపల్లి, ఖమ్మం జిల్లాలోని ఇల్లందు, సత్తుపల్లి, కొత్తగూడెం ఎక్కడా గెలవలేదు. ఇది నిజంగా ఆశ్చర్యకరం" అన్నారు.

### రైతుల పరిస్థితి దయనీయమైంది

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసిన కేటీఆర్ "ప్రజలు నమ్మిన ప్రభుత్వం ఇప్పుడు అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. యూరియా సంక్షోభం అంతరించని సమస్యగా మారింది. రైతులు రాత్రింబవళ్లు ఎరువుల కోసం లైన్లు కడుతున్నారు. ప్రభుత్వం చూసేది చెప్పుల జాతర మాత్రమే" అని ఎద్దేవా చేశారు.

### కాంగ్రెస్ నేతల బీజేపీ-బీఆర్ఎస్ వైపు వలసలు

కాంగ్రెస్‌లో అవిశ్వాసం పెరుగుతోందని, ఒకరి తర్వాత ఒకరు నేతలు పార్టీని వీడుతున్నారని కేటీఆర్ సూచించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఊకంటి ప్రభాకర్ రావు వంటి సీనియర్ నేతలతో పాటు వందలాది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడమే కాంగ్రెస్ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

## మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో.. బిఆర్ఎస్‌లోకి నేత ఉంకంటి ప్రభాకర్



**మణుగూరు మహా :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో బిఆర్ఎస్ పార్టీకి ఊపునిచ్చే పరిణామం చోటుచేసుకుంది. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కార్మిక సంఘ నాయకుడు ఉంకంటి ప్రభాకర్ తోపాటు సుమారు 300 మంది బుధవారం బిఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం సింగరేణి ప్రాతినిధ్య సంఘంగా ఉన్న కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఐఎన్టియుసి నుంచి పెద్దఎత్తున బిఆర్ఎస్‌లో చేరడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ పరిణామం బిఆర్ఎస్‌కు కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల కోసం బిఆర్ఎస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, కార్మికుల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారని పార్టీ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు పోషణ నరసింహారావు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే సందడి



**మణుగూరు, మహా :** మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజ వేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అతిథులుగా మణుగూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్య ప్రకాష్, అశ్వాపురం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషు బాబు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియ, స్టాఫ్ సెక్రటరీ రమేష్ బాబు, లెక్చరర్లు వీణ, రామ తిరుపతి, పోకిరి భాస్కరరావు, సాంబమూర్తి, అశోక్, శివ కుమార్, నాగిరెడ్డి, శిరీష, బూర్గుల సతీష్, సోడే నవీన్, శ్రీకళ, స్రవంతి, స్నేహ పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## రక్షణ వారోత్సవాల్లో మణుగూరు సబ్ స్టేషన్‌కు మొదటి బహుమతి



**మణుగూరు, మహా:** సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన 55వ రక్షణ వారోత్సవాల్లో మణుగూరు 132 కెవి సబ్ స్టేషన్ ఉత్తమ సబ్ స్టేషన్‌గా ఎంపికై మొదటి బహుమతి సాధించింది. ఈ విజయాన్ని బుధవారం ఉదయం ఐఎన్టియూసీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, బ్రాంచ్ సెక్రటరీ అబ్దుల్ రవుఫ్, ఏరియా వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ జంపాల శ్రీనివాస్ స్వయంగా సబ్ స్టేషన్‌ను సందర్శించి అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ, వరుసగా మూడు సంవత్సరాలుగా ఈ అవార్డు సాధించడం మణుగూరు ఏరియాకు గర్వకారణమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, బాధ్యత, రక్షణతో పని చేస్తున్న ఉద్యోగుల శ్రమ ఫలితమే ఈ గుర్తింపు అని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని బహుమతులు గెలుచుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇంజనీర్ మాదాసి శ్రీనివాస్, సూపర్వైజర్లు సీతారాం రెడ్డి, సుధాకర్, శివ వెంకట్రావ్, వైవిరామారావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్యాతండాలో మహాఅన్నదానం

### అన్నదానాన్ని ప్రారంభించిన మండల జర్నలిస్టులు



**కారేపల్లి, మహా:** వెంకట్యాతండాలో గణేష్ ఉత్సవ యూత్ కమిటీ యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల జర్నలిస్టులు అన్నదాత బాదావత్ రాము నాయక్, బానోతు బాలునాయక్, గుగులోతు శివ, బోడ అశోక్,గుగులోతు భగవాన్లాల్,ఆర్ఎంపీ బాబులాల్, బాదావత్ రవి, శంకర్, బానోత్ రవి,మాలోత్ శోభన్ బాబు, బాదావత్ నవీన్ నాయక్,ఇస్లావత్ కృష్ణ,బానోతు భావుసింగ్,యూత్ కమిటీ సభ్యులు మల్సూర్ నాయక్, ఇస్లావత్ వీరన్న,నివాస్, బావుసింగ్,హేమంత్,సాయి, జశ్వంత్,హుస్సేన్, పండు ఆనంద్, గణేష్, విఘ్నేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

## కారేపల్లిలో జీపీ వర్కర్ల ధర్నా

**కారేపల్లి, మహా :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు దశలవారి అందోళన, సమ్మె సందర్భంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు కార్మికులతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయకుండా మోసం చేస్తున్నాయన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వర్తించే పీఎఫ్, ఈఎస్ఐ, భీమా వంటి సౌకర్యాలు కల్పించక పోవటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కార్మికులన శ్రమను దోచుకోవటానికి మల్టీపర్పస్ విధానాన్ని, పని గంటల పెంపును తీసుకవచ్చిందన్నారు. వేతనాలు అందక కార్మిక కుటుంబాలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. అనంతర ఎంపీడీవో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ సింగరేణి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్.నాగేశ్వరరావు, ఎస్కె హుస్సేన్, నాయకులు బాలయ్య, జి.శ్రీను, గౌతమ్, మంగీలాల్, హేమ్‌చంద్, ఆదెర్ల శ్రీను, నంద, వజ్జా భాస్కర్,చల్లా నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

